క్లుప్తంగా

ఆర్థిక సాయం



ఆత్మకూరు: పట్టణానికి చెంది బాధిత కుటుంబాలకు సాంబశివ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు కంచి పరమేశ్వరరెడ్డి రూ.10వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని గురువారం అందజేశారు. పట్టణంలో 3వ వార్డుకు చెందిన షేక్ మస్తాన్, వాయుగుండ్ల భరతయ్య, 8వ వార్డుకు చెందిన జీ సాయికుమార్, అన్నవరపు శ్రీనివాసులు, 15వ వార్డుకు చెందిన ఒంటేరు సరోజనమ్మ, 17వ వార్డుకు చెందిన సయ్యద్ జాఫర్‌హుస్సేన్, 19వ వార్డుకు చెందిన సయ్యద్ నషీమూన్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి నగదు చెక్కులను అందజేశారు.

డ్రైనేజీ పరిశీలన

కావలి (జలదంకి): పట్టణంలోని వైకుంఠపురం వద్ద ఉన్న అనపగుంట డ్రైనేజీని మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ గురువారం పరిశీలించారు. జనతాపేట నుంచి వచ్చే డ్రైనేజీకి అనపగుంట వద్ద మెష్‌ను ఏర్పాటు చేయడం వల్ల వ్యర్థాలు నిల్వ చేరి మురుగు ముందుకు సాగకపోవడాన్ని గమనించి దాన్ని తొలగించాలని సూచించారు. అండర్ డ్రైనేజీ పాస్ వద్ద ఏర్పాటు చేయాలని తెలిపారు. డ్రైనేజీల్లోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి సక్రమంగా పారేలా చూడాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు.

అక్షరాంధ్రపై శిక్షణ



సీతారామపురం : ప్రభుత్వం నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఉల్లాస్- అక్షరాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపీడీఓ సాయిప్రసాద్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉల్లాస్- అక్షరాంధ్రపై గురువారం నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో వయోజన విద్యా కేంద్రాలను ఏర్పాటు చేసి వయోజనులకు వలంటీర్ల ద్వారా అక్షరాలను నేర్పించాలన్నారు. ఎంఈఓ మస్తాన్‌వలి, వయోజన విద్య సూపర్‌వైజర్ అంకారావు, ఏపీఎం శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ఆత్మకూరు: ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన పలువురు బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గురువారం పంపిణీ చేశారు. నెల్లూరులోని తన క్యాంపు కార్యాలయంలో వంద మందికి రూ.83.34 లక్షలు విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరులోని వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని 250 పడకల స్థాయికి పెంచే పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.

దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు

ఆత్మకూరు: దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేయనున్నట్లు ఆత్మకూరు ఎంఈఓ అనంతలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇందుకోసం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా సమగ్ర శిక్ష, అలింకో సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఆరేళ్ల నుంచి 18 ఏళ్లలోపు వయస్సు కలిగిన దివ్యాంగ విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన ఉపకరణాలను గుర్తించి ఉచితంగా అందజేస్తారని వివరించారు. ఎంఈఓ-2 చలపతి పాల్గొన్నారు.

సొసైటీ చైర్మన్‌కు సత్కారం

సీతారామపురం : మండలంలోని మారంరెడ్డిపల్లి సొసైటీ నూతన అధ్యక్షుడు సోమనబోయిన రాజశేఖర్‌ను ఆది చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆదినారాయణరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. రైతులకు విరివిగా రుణాలు అందించి వారి అభివృద్ధికి దోహదపడాలని కోరారు.

ఈ-క్రాప్ నమోదుపై అవగాహన

ఉదయగిరి: స్థానిక వ్యవసాయ శాఖ సబ్‌డివిజన్ కార్యాలయంలో సీతారామపురం, ఉదయగిరి, వరికుంటపాడు, మర్రిపాడు మండలాల ఏఓలు, ఏఈఓలు, వీఏఏలకు ఈ-క్రాప్ నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఏడీఏ లక్ష్మీమాధవి మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సాగు చేసిన పంటలను ఈ-క్రాప్‌లో నమోదుచేయాలని సూచించారు. ఏఓలు చెన్నారెడ్డి, మదన్, సునీల్, విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వేళాంగిణి మాత ఉత్సవాలు

సీతారామపురం : స్థానిక అరుంధతీయ కాలనీలో శుక్రవారం నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు వేళాంగిణి మాత జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆర్సీఎం చర్చి విచారణ గురువులు వరప్రసాద్ గురువారం తెలిపారు. శుక్రవారం పతాకావిష్కరణ, సమిష్టి దివ్యబలి పూజతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. 8న దివ్యబలి పూజ, గ్రామోత్సవంతో ముగుస్తాయని వివరించారు. మండలంలోని క్రైస్తవులు ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు.



ఆత్మకూరులోని పంట వీధిలో..



ఆత్మకూరు మండలం మహిమలూరులో..



కావలిలోని కలుగోళమ్మ ఆలయం వద్ద..

దండాలయ్యా... ఉండ్రాళ్లయ్యా

వినాయక చవితి పండగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. కావలి, ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల్లోని వాడవాడలా గణేశ్ మండపాలను ఏర్పాటు చేశారు. వివిధ రూపాల్లోని గణనాథుడి ప్రతిమలను కొలువు దీర్చి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తొలిరోజైన బుధవారం ఉదయం విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉట్టి మహోత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు. రెండో రోజైన గురువారం విశేష పూజలు, అన్నప్రసాద వితరణ చేశారు.

–సాక్షి, నెట్‌వర్క్



దుత్తలూరులోని రామాలయం వద్ద గణనాథుడ్ని దర్శించుకుంటున్న భక్తులు



అల్లూరులోని కోనేటి సెంటర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



జలదంకిలోని రామలింగేశ్వరుని ఆలయం వద్ద..



కావలి: వాయునందనప్రెస్ వీధిలో లేస్‌ప్యాకెట్లతో అలంకారం



సంగం: గాంధీ జనసంఘంలో ఉట్టికొడుతున్న యువత



వరికుంటపాడు: వెంగమాంబపురంలో..



కలిగిరిలోని సాయిబాబా మందిరంలో..



మర్రిపాడు మండలం డీసీపల్లిలో..



ఆత్మకూరు: పంటవీధిలో ఉట్టికొడుతున్న యువకులు

దివ్యాంగ పింఛన్ల తొలగింపు దుర్మార్గం



ఏఎస్‌పేట ఎంపీడీఓకు వినతి పత్రం ఇస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సంగం: ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మర్రిపాడు ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు



ఆత్మకూరు ఎంపీడీఓకు వినతి పత్రం ఇస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



అనంతసాగరం ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆత్మకూరురూరల్/మర్రిపాడు/సంగం/ అనుమసముద్రంపేట(ఆత్మకూరు)/సోమశిల: కూటమి ప్రభుత్వం కనీస మానవత్వం లేకుండా ఎన్నో ఏళ్లుగా దివ్యాంగులు అందుకుంటున్న పింఛన్లను తొలగించడం దుర్మార్గమని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో దివ్యాంగుల పింఛన్లను పునరుద్ధరించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు మండల పరిషత్ కార్యాలయాల్లో గురువారం వినతిపత్రాలను అందజేశారు. ఆత్మకూరులో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. పార్టీ నాయకులు వాసిపల్లి లక్ష్మిరెడ్డి, బొమ్మిరెడ్డి రవి, గడ్డం శ్రీనివాసులురెడ్డి, తోడేటి అశోక్, బొలిగర్ల వెంకటేశ్వర్లు, గిరి నాయుడు, బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, కోనేపల్లి సుబ్బారెడ్డి, రఘురామిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, దాడి శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు. అలాగే మర్రిపాడు ఎంపీడీఓ నాగేశ్వరప్రసాద్‌కు వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు చెన్ను వెంకటేశ్వర్లురెడ్డి పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. మాజీ మండలాధ్యక్షులు గంగవరపు శ్రీనివాసులునాయుడు, బొర్రా సుబ్బిరెడ్డి, ఎంపీటీసీ హజరత్‌రెడ్డి, నాయకులు మాగంటి శ్రీనివాసులరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నారాయణస్వామి, పొంగూరు సుధాకర్ పాల్గొన్నారు. అలాగే సంగం మండల పరిషత్ కార్యాలయం ఎదుట వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆందోళన చేపట్టారు. అనంతరం మండలంలో తొలగించిన 105 దివ్యాంగ పింఛన్లను పునరుద్ధరించాలని ఏఓ శైలజకు వినతిపత్రం అందజేశారు. పార్టీ అధికార ప్రతినిధి కరిముల్లా, నాయకులు రఘునాథరెడ్డి, సూరి మదన్‌మోహన్‌రెడ్డి, గాంధీజనసంఘం సర్పంచ్ చందన్‌కుమార్, శంకరయ్య, మల్లి, ఫణీంద్రరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, చంద్రారెడ్డి, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే అనుమసముద్రంపేట ఎంపీడీఓ ప్రసన్నకుమారికి వైఎస్సార్‌సీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. మండలంలో తొలగించిన 103 దివ్యాంగ పింఛన్లను పునరుద్ధరించాలని కోరారు. పార్టీ జేసీఎస్ కన్వీనర్ పులిమి రమేష్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ రియాజ్ అహమ్మద్, మైనార్టీ మండలాధ్యక్షుడు షేక్ జకీర్‌బాషా, మైనార్టీ నాయకులు పఠాన్ ఖాదర్‌బాషా, పఠాన్ ముజీర్‌ఖాన్, షేక్ మొదీనాసాహెబ్, మహమ్మద్ ఖాసీం, కే రమేష్, షేక్ హుమయూన్, వీ హరికృష్ణ, జమీల్‌బాషా పాల్గొన్నారు. అలాగే అనంతసాగరం మండల ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్‌కు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి, ఎంపీపీ సంపూర్ణమ్మ, వైస్‌ఎంపీపీ బీ జనార్దన్‌రెడ్డి, కాకూరు నారసింహరెడ్డి, తదితరులు వినతిపత్రం అందజేశారు.

ఉదయగిరి జిల్లా ఏర్పాటుకు వినతి



వరికుంటపాడు: ఉదయగిరి కేంద్రంగా ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేయాలని జేవీవీ ప్రధాన కార్యదర్శి డీవీ రమణయ్య కోరారు. ఈ మేరకు మండల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ చెంచయ్యకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన మెట్ట ప్రాంతంలో తాగు, సాగునీరు, ఉపాధి సమస్యల కారణంగా ప్రజలు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయగిరి జిల్లాను ఏర్పాటు చేస్తే అభివృద్ధి, వసతులు కలుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం జిల్లాల పునర్వ్యవస్థీకరణపై మంత్రులతో సబ్ కమిటీని ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఉదయగిరి జిల్లా ఏర్పాటు ఆవశ్యకతపై వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. బీజేపీ నాయకులు ఆండ్రా పరంధామిరెడ్డి, శివారెడ్డి, నారాయణ, శ్రీనివాసులు, హర్ష వెంగబాబు, లోకేశ్, తదితరులు పాల్గొన్నారు.

వివాహిత మృతిపై ఫిర్యాదు

కావలి (జలదంకి): కావలిలోని ముసునూరుకు చెందిన గొట్టిపాటి విజయలక్ష్మి (59) అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. ఆమె మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ సోదరీమణులు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. వివరాలు.. ముసునూరుకు చెందిన గొట్టిపాటి వెంకటేశ్వర్లుకు బోగోలు మండలం బుర్రోడుపాళేనికి చెందిన విజయలక్ష్మితో 40 ఏళ్ల కిత్రం వివాహం జరిగింది. విజయలక్ష్మికి ఆరుగురు సోదరీమణులు ఉన్నారు. ఈ నెల 25వ తేదీ విజయలక్ష్మికి అనారోగ్యంగా ఉందని ఆమె అక్కాచెల్లెళ్లకు వెంకటేశ్వర్లు ఫోన్ చేయగా వారు వచ్చి చూసి వెళ్లారు. ఈ క్రమంలో విజయలక్ష్మి గురువారం మృతి చెందగా విషయాన్ని ఆమె అక్కాచెల్లెళ్లకు వెంకటేశ్వర్లు తెలిపారు. వారు వచ్చి సోదరి మృతదేహాన్ని చూసి అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడిగా కొండా



ఉదయగిరి: వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడిగా కొండా రాజగోపాల్‌రెడ్డి నియమిస్తూ తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కొండా మాట్లాడుతూ తనకు పదవీ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అందుకు సహకరించిన ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని నాయకులను సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం

కావలి (జలదంకి)/మర్రిపాడు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం సాగిస్తామని వామపక్ష నాయకులు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 28 ఆగస్టు 2000 సంవత్సరంలో విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో వామపక్షాలు చేపట్టిన ప్రదర్శనపై పోలీసులు కాల్పులు జరిపి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కావలి, మర్రిపాడులో వామపక్ష నాయకులు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. పోలీసుల కాల్పుల్లో మరణించిన నాయకులు రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామికి నివాళులర్పించారు. వారి బలిదానాలను వృథాపోనివ్వమని ప్రతిజ్ఞ చేశారు. సీపీఎం కావలి పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సీపీఐ నాయకుడు డమ్ము దర్గాబాబు, శ్రీవిముక్తి ఘటన నాయకురాలు శ్యామల, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మూలి వెంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ఆత్మకూరురూరల్: వాశిలిలో స్మార్ట్ రేషన్‌కార్డులను సర్పంచ్ చెలిక రమాహరిబాబు చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. వీఆర్వో మేరీ పాల్గొన్నారు.

అటవీ కర్ర వేలం

ఉదయగిరి: స్థానిక అటవీశాఖ రేంజర్ కార్యాలయంలో రేంజర్ బీఎస్ కుమార్‌రాజా ఆధ్వర్యంలో అటవీ కర్ర బహిరంగ వేలం పాటను గురువారం నిర్వహించారు. వేలంలో కావేటి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి రూ.4.68 లక్షలకు కర్రను దక్కించుకున్నాడు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

సీతారామపురం : మండలంలోని ఎరువుల దుకాణాల్లో ఆత్మకూరు ఏడీఏ శైలజకుమారి గురువారం తనిఖీలు చేపట్టారు. స్టాకు రిజిస్టర్లతో పాటు బిల్లు పుస్తకాలను తనిఖీ చేసి స్టాక్‌ను పరిశీలించారు. ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరకు ఎరువులను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట ఏఓ చెన్నారెడ్డి ఉన్నారు.

రక్తదానం

సోమశిల: వినాయక చవితి వేడుకల్లో భాగంగా చేజర్ల మండలం కాకివాయి, బిల్లుపాడు గ్రామాల్లో గురువారం రక్తదాన శిబిరాలు నిర్వహించారు. నెల్లూరు రెడ్‌క్రాస్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాల్లో యువకులు స్వచ్ఛందంగా పాల్గొని 35 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు.

నేడు ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారం

వింజమూరు(ఉదయగిరి): వింజమూరు మండలం నల్లగొండ్లలోని శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం జరుగుతుందని ఆలయ మాజీ చైర్మన్ లెక్కల చినకొండారెడ్డి తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరవుతారని తెలిపారు. భక్తులు ఆలయాభివృద్ధికి అన్నివిధాలా సహకరించాలని కోరారు. స్థానిక పెద్దలు అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, లెక్కల పెదమాలకొండారెడ్డి, అన్నపురెడ్డి తిరుపాల్‌రెడ్డి, అన్నపురెడ్డి ధర్మారెడ్డి, భోగిరెడ్డి నరసింహరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి సన్మానం



ఉదయగిరి: మండలంలోని గడ్డంవారిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన జీ ప్రకాష్‌రావు దంపతులను గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు గురువారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఉపాధ్యాయుడికి అందించిన సేవలను కొనియాడారు.